నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం
12 అక్టోబర్ 2025 పేజీలు : 08



### 13న నెల్లూరుకు

## జాతీయ మానవహక్కుల కమీషన్

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

జాతీయ మానవ హక్కుల కమీషన్ ఈనెల 13 నుండి 16వ తేది వరకు జిల్లాలో పర్యటించనుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ విచారణ విభాగానికి చెందిన కుల్బీర్ సింగ్, యతిప్రకాశ్ శర్మ, సంజయ్ కుమార్‌లతో కూడిన బృందం ఈ నెల 13 నుండి 16వ తేది వరకు నెల్లూరు జిల్లా, అల్లిమడుగూ పంచాయతీని సందర్శించి విచారణ నిర్వహించనున్నారు. ఈ విచారణ సందర్భంగా బృందం అల్లిమడుగు గ్రామ పంచాయతీ, ఆర్‌ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల, నెల్లూరు జిల్లాలోని ఇతర సంబంధిత ప్రదేశాలను సందర్శిస్తుంది. సందర్శనలో భాగంగా, బృందం సంబంధిత వర్గాలు, ప్రభుత్వ సంస్థలు, అధికారులు మొదలైన వారి నుండి నివేదికలను స్వీకరరించనుందని కలెక్టర్ తెలిపారు.

ప్రతి కుటుంబానికీ ఆదాయం 05
మెరుగైన జీవనోపాధి లక్ష్యం

# చిరువ్యాపారులకు అండగా ఉంటాం

- మంత్రి నారాయణ
- సంతపేట మార్కెట్లో తన సొంత నిధులతో చేపడుతున్న ఆధునీకరణ పనులు మంత్రి పరిశీలన
- సంతపేట పాత దుస్తుల మార్కెట్లో అన్ని వసతులు కల్పిస్తామని భరోసా
- మంత్రి నారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వ్యాపారస్తులు



నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :

చిరు వ్యాపారులను అన్ని విధాల ఆదుకునేందుకు తాను ఎప్పుడు ముందుంటా నని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ భరోసా ఇచ్చారు. నెల్లూరు సంతపేటలో ఇటీవల అగ్ని కి ఆహుతి అయిన పాత దుస్తుల మార్కెట్‌ను టిడిపి శ్రేణులతో కలిసి శనివారం మంత్రి నారాయణ పరిశీలించారు. వ్యాపారస్తులతో మాట్లాడారు. ఏ కష్టం వచ్చినా తాను ఎప్పుడూ అండగా ఉంటామంటూ వారికి భరోసా ఇచ్చా రు. అనంతరం మార్కెట్ సముదాయంలో అగ్నికి ఆహుతి అయిన దుకాణాలను తన సొంత నిధులతో మరమ్మతులు చేయిస్తున్న తీరును పరిశీలించారు. టిడిపి శ్రేణులకు, వ్యాపారులకు పలు సూచనలు చేశారు. సర్వం కోల్పోయి ఇబ్బందులు పడుతున్న తమను అన్నివిధాలా ఆదుకుంటున్న మంత్రి నారాయ ణకు వ్యాపారస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపా లక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. సంత పేట మార్కెట్ సముదాయాన్ని 2014లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభించడం జరిగిందన్నారు. దాంతో ఎంతోమంది చిరు వ్యాపారులకు జీవనోపాధి కలిగిందని తెలిపారు. అయితే దురదృష్టవ శాత్తు ఇటీవల షాపులు అగ్నికి ఆహుతి కావ డం బాధాకరమన్నారు. విషయం తనకు తెలిసిన వెంటనే అధికారులను, టిడిపి శ్రేణులను అలెర్ట్ చేసి సహాయక చర్యలు -మిగతా 6లో

### కామాక్షమ్మ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా..

# సంరక్షించండి

- జొన్నవాడ ఆలయ పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన వేమిరెడ్డి దంపతులు
- సామాన్య భక్తులకు సౌకర్యాల కల్పనపై దృష్టి సారించండి
- కామాక్షితాయి ఆలయ పవిత్రత కాపాడండి
- కామాక్షమ్మ ఆశీస్సులతోనే ఎమ్మెల్యేగా గెలుపొందాను.. ప్రశాంతి రెడ్డి
- జొన్నవాడ ఆలయ కమిటి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు



నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :

బుచ్చిరెడ్డిపాలెం మండలం శ్రీ కామాక్షితాయి అమ్మవారి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా శనివారం ఉదయం జొన్నవాడ గ్రామానికి విచ్చేసిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు ఆలయ పాలక వర్గ మండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. వేమిరెడ్డి దంపతులను పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి మేళతాళాలతో అమ్మవారి దర్శనానికి తీసుకెళ్లారు. కామాక్షితాయి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అర్చకులు వేమిరెడ్డి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిల సమక్షంలో కామాక్షితాయి అమ్మవారి ఆలయ ఛైర్మెన్‌గా తిరుమూరు అశోక్ రెడ్డితో పాటు మరో 12 మంది పాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు వసతులు, సౌకర్యాలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు -6లో

### ప్రమాదభరితంగా

# ఆర్అండ్‌బి బ్రిడ్జి

- బ్రిడ్జి స్లాబ్‌కు భారీ రంధ్రం
- మరమ్మత్తులు చేయాలని విజ్ఞప్తి



08 పేజీలో

పొదలకూరు మండలం సూరాయపాలెం విఘ్నేశ్వరుని ఆలయం సమీపంలో సంగం - చేజర్ల రహదారిలో ఏటి కాలువపై ఉన్న బ్రిడ్జి కి భారీ రంధ్రం ఏర్పడి ప్రమాద భరితంగా తయారై ఉంది.

# అపోలో హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆర్థరైటిస్ డే







- అవగాహన కోసం వాకథాన్ నిర్వహణ
- ఈనెల 12న ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం
- తక్కువ ఫీజులతోనే స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ
- ఆర్థరైటిస్‌ను నిర్వక్ష్యం చేస్తే వైకల్యం సంభవించే ప్రమాదం
- సీఐ సాంబశివరావు హెచ్చరిక

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్, హై బీపీ క్యాన్సర్ లాంటి జబ్బుల కంటే ఆర్థరైటిస్ సమస్య తీవ్రతే చాలా మందిలో ఎక్కువగా ఉంటుందని, ఆర్థరైటిస్ సమస్యలను నిర్లక్ష్యం చేస్తే శరీర వైకల్యాలు వచ్చే ప్రమాదం ఉందని నెల్లూరు 6వ నగర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాంబశివరావు హెచ్చరించారు. ఈనెల 12న ప్రపంచ ఆర్థరైటిస్ డే ను పురస్కరించుకుని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సిఐ పాల్గొన్నారు. అపోలో హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, ఆర్థోపెడిక్ సీనియర్ సర్జన్స్ డాక్టర్ చీమల వివేకానందరెడ్డి, డాక్టర్ శశిధర్ రెడ్డి, డాక్టర్ విక్రమ్ రెడ్డి, యూనిట్ హెడ్ బాలరాజు ఆధ్వర్యంలో ఆర్థరైటిస్ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నిర్వహించిన వాకథాన్ ను 6వ నగర సర్కిల్ ఇన్స్పెక్టర్ సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. నగరంలోని చిల్డ్రన్స్ పార్కు నుండి అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ వరకూ జరిగిన ఈ వాకథాన్‌లో అపోలో వైద్యులు, సిబ్బంది, బాలాజీనగర్ పోలీస్ స్టేషన్ సీఐ సాంబశివరావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ సాంబశివరావు మాట్లాడుతూ.. ఆర్థరైటిస్ సమస్యలపై ముఖ్యంగా ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సమస్యలను నిర్లక్ష్యం చేస్తే శరీర వైకల్యాలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆర్థరైటిస్ సమస్యలకు అధునాతన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు అపోలో సేవలను సద్వినియోగం చేసుకుని ఆర్థరైటిస్ సమస్యల నుండి బయటపడాలని సూచించారు. వాకథాన్ అనంతరం హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రపంచ ఆర్థరైటిస్ డేను పురస్కరించుకుని అపోలో అందించే తక్కువ ఫీజులతో స్క్రీనింగ్ పరీక్షల బ్రోచర్ ను వైద్యులతో కలిసి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ ఆవిష్కరించారు. ఆర్థరైటిస్ సమస్యలకు అతితక్కువ ఫీజులతో రెండు ప్యాకేజీలను ప్రకటించారు. 4590/- రూపాయల విలువైన 9 రకాల ఆర్థరైటిస్ స్క్రీనింగ్ పరీక్షలను కేవలం 1999/- రూపాయలకే చేస్తున్నట్లు వెల్లడించారు. 8590/- రూపాయల విలువైన మరో స్క్రీనింగ్ పరీక్షల ప్యాకేజీని కేవలం 3999/- రూపాయలకే చేయనున్నట్లు ఈ ఆఫర్ 2025 డిసెంబర్ 31వరకూ అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ శ్రీరామ్ సతీష్, ఆర్థోపెడిక్ సీనియర్ సర్జన్స్ డాక్టర్ చీమల వివేకానందరెడ్డి, డాక్టర్ శశిధర్‌రెడ్డి, డాక్టర్ విక్రమ్ రెడ్డిలు మాట్లాడుతూ.. ర్థరైటిస్ అంటే కీళ్ల సమస్య అని, ఇందులో దాదాపు 200రకాల కంటే ఎక్కువ వ్యాధులే ఉన్నాయన్నారు. ఆర్థరైటిస్‌లో చాలా రకాలు ఉన్నాయని, అందులో ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, యాంకైలోజింగ్ స్పాండైల్ ఆర్థరైటిస్, గౌట్, పిల్లల్లో వచ్చే ఆర్థరైటిస్, లూపస్, సోరియాటిక్ ఆర్థరైటిస్ వంటివి రోగుల్లో ఎక్కువగా కనిపిస్తుంటాయని చెప్పారు. ఆర్థరైటిస్ సమస్యను నిర్లక్ష్యం చేస్తే కేవలం కీళ్లకే పరిమితం కాకుండా దేహంలోని చాలా వ్యవస్థలను దెబ్బతీస్తుందని, సకాలంలో వైద్యం అందించడం ద్వారా దాన్ని నివారించవచ్చునన్నారు. నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆర్థరైటిస్ సమస్యలకు అనుభవజ్ఞులైన వైద్య బృందం అందుబాటులో ఉందని, అత్యాధునిక వైద్య పరికరాలు కూడా ఉన్నాయని డాక్టర్ శ్రీరామ్ సతీష్ వెల్లడించారు. జాయింట్ ప్రాబ్లమ్స్‌తో బాధపడే వారు అపోలో హాస్పిటల్‌ను సంప్రదించాలని, తక్కువ ఫీజులతోనే నిర్వహించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# హౌసింగ్ నిధుల దోపిడీపై ఫలించిన పోరాటం

**అక్రమార్కులపై తొలి సస్పెన్షన్ వేటుతో గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన మిడతల రమేష్**




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నాణ్యత లేని నివాసయోగ్యం గాని పక్కాగృహాలపై మూడేళ్ల పోరాటానికి తొలి సస్పెన్షన్ వేటు పడిందని బిజెపి నేత మిడతల రమేష్ తెలిపారు. హౌసింగ్ రాష్ట్ర కార్యాలయంలో అత్యంత మేధావి జయరామాచారి తన ఆలోచనలను మంచికి ఉపయోగించి ఉంటే లక్షల పేదలకు మంచి గృహాలు నిర్మింపబడేవి. కాని తన మేధోశక్తిని అక్రమార్కులను కాపాడడం కోసమే వినియోగించారు. ఆ ప్రభావంతో ప్రధాని మోడీ ఇచ్చిన కేంద్ర నిధులు దుర్వినియోగం అయ్యాయి. హౌసింగ్ రాష్ట్ర కార్యాలయ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఆర్‌సి నెంబర్ 8773 లో మిడతల రమేష్ అనే ఫిర్యాదుపై 24 మంది సచివాలయ సిబ్బందిపై చర్యలకు కార్యాచరణ చేపట్టారు. సచివాలయ చిరుద్యోగులపై చర్యలు తీసుకోవడాన్ని ఖండిస్తున్నాం. కలెక్టర్లు కమిషనర్ లు. హౌసింగ్ డీఈలు ఏఈలు పీడీలు ఈఈలు మొదలుకొని హౌసింగ్ ఎండి స్థాయి వరకు అందరూ సచివాలయ సిబ్బందిని బెదిరించారు. ప్రోగ్రెస్ పేరుతో ఐడి పాస్వర్డ్ లను హౌసింగ్ అధికారులు దుర్వినియోగం చేయించారు. వాస్తవ విరుద్ధంగా సచివాలయ సిబ్బందిపై గాని సంబంధంలేని అధికారులపై గాని చర్యలు తీసుకోవడంను తీవ్రంగా వ్యతిరేకిస్తాము. అవసరమైతే న్యాయపోరాటంలో భాగస్వాములై అవినీతి నిర్మూలనకు పోరాటం చేస్తామని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కే.శివకుమార్, టి శ్రీనివాసులు, సృజన, ఆదినారాయణ, బుధవరపు బాలాజీ, నారాయణ యాదవ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలిక దినోత్సవం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం గోలగమూడి గ్రామంలోని గవర్నమెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ వెంకటాచలం పరిధిలో సీడీపీఓ వి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలికలకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 'ఆడపిల్లలు దేశానికి గర్వకారణం. ఆడపిల్లలను పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం' అని సందేశం ఇచ్చారు. బాల్యవివాహాలు అనే అంశంపై వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సీతాలక్ష్మి, బి.పద్మజ, ఆశ్రమ పాఠశాల హెడ్‌మాస్టర్ బిఎల్ కామేశ్వరి దేవి, టీచర్లు కే. రాణి, అంబాజీ, పి.అమరావతి, అంగన్వాడీ టీచర్లు వి.గీత, టి.సునీత, హెల్పర్లు జె.అన్నపూర్ణ, సిహెచ్ శైల తదితరులు పాల్గొన్నారు.

# టీబీ, లెప్రసీ, ఎయిడ్స్ ఇతర వ్యాధులపై అవగాహన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో టిబి, లెప్రసీ, ఎయిడ్స్, ఇతర వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని నెల్లూరు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, అధికారి డాక్టర్ ఎస్‌కె ఖాదరవల్లి తెలిపారు. శనివారం మల్లికార్జునపురం అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని, రాజా గారి వీధి అర్బన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా డాక్టర్ ఖాదరవల్లి ఎవరికైతే రెండు వారాలకు మంచి దగ్గు జ్వరం ఆకలి లేకపోవడం సాయంత్రం తప్పుడు జ్వరం రావడం అంటే లక్షణాలతో బాధపడుతున్నారు వారందరూ దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి వచ్చి కఫం పరీక్షలు చేయించుకోవాలని ఒకవేళ కఫం పరీక్షల్లో పాజిటివ్ వస్తే ఆరు నెలల పాటు మందులు అన్ని ప్రాథమిక, అర్బన్ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వబడతాయని చెప్పారు. తర్వాత శోధన నగర్‌లో ఉన్నటువంటి బాలికల వసతి గృహమును సందర్శించి అక్కడ ఉన్న బాలికలకు వ్యక్తిగత శుభ్రత పైన టీవీ, లెప్రసీ ఎయిడ్స్ వ్యాధులపై ఇతర ఆరోగ్య విషయాలపై అవగాహన అవగాహన కల్పించారు. పై కార్యక్రమంలో అర్బన్ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగేంద్రబాబు, ఏఎన్ఎం రమణమ్మ, ముంతాజ్, విజయలక్ష్మి, హాస్టల్ వార్డెన్‌లో పాల్గొన్నారు.

# పరిశుభ్రత పాటించండి ఆరోగ్యంగా ఉండండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వసతి గృహంలోని విద్యార్థిని విద్యార్థులు పరిశుభ్రతను పాటించి ఆరోగ్యవంతంగా ఉండాలని ఎంఎల్‌హెచ్‌పి విజయలక్ష్మి తెలిపారు. శనివారం వింజమూరులోని ఎస్సీ బాలుర బాలికల వసతి గృహాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతను పాటించినట్లయితే అనారోగ్యం దూరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వసతిగృహాల సంక్షేమ అధికారులు భారతి భాస్కర్ వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశ వాలంటీర్లు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే విమర్శలు : ఎల్‌సీఆర్ రాష్ట్ర కార్యదర్శి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి ఎల్‌సి రమణారెడ్డి విమర్శించారు. శనివారం వింజమూరులోని విఆర్ ఫంక్షన్ ప్లాజాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అవుతుండడంతో వైసిపి నాయకులకు వణుకు పుడుతూ అతని లేని విమర్శలు చేస్తున్నారన్నారు. వరికుంటపాడు మండలం విరువూరులో జరిగిన వైసిపి ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రివర్యులు కాకాని గోవర్ధన్‌రెడ్డి సూపర్ సిక్స్ పథకాలు సూపర్ ప్లాప్ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు పరుస్తూ ప్రజలను సంతోషంగా ఉంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీని ప్రకటించి 16347 ఉపాధ్యాయులను నియమించిందన్నారు. అలాగే రైతులు ఇబ్బంది పడుతున్న ల్యాండ్ టైటిల్ యాక్టును రద్దు చేసిందన్నారు. గతంలో విధ్వంసకర పాలనలో ప్రజలు విసిగిపోయారని దుష్ట పాలన నుండి ప్రజలకు విముక్తి కలిగించిన చంద్రబాబు ఎంతో విజయంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. అలాగే వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సేవా తత్పరుడైన ఎమ్మెల్యే కాకర్లను విమర్శించడం దారుణంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క పని కూడా చేపట్టకుండా కాలం గడిపి ఈరోజు పని చేసే నాయకులను విమర్శిస్తున్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి పై అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. ఆయన ఎలాంటి అవినీతికి పాల్పడకుండా సేవాభావంతో పనిచేస్తున్న విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి మాట్లాడుతూ.. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యమంత్రి అమలు పరుస్తున్న సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేస్తూ నిరంతరం ప్రజలతో మమేకమై ఉన్నారన్నారు. అలాంటి నాయకుని కాకాని ఈ విధంగా మాట్లాడడం సభ్యతగా లేదన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని అప్పసముద్రం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా 8 మంది చిన్నారులు క్షతగాత్రులు గాగా వెంటనే ఆయన పరామర్శించి వారి భరోసా కల్పించారన్నారు. వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి ఒక కుటుంబానికి రెండు లక్షల రూపాయల పరిహారం మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే కాకర్లదే అన్నారు. కాకర్ల ఎన్‌ఆర్‌ఐ అని అధికారం ఇస్తే ఈ విధంగా చేస్తారని మేకపాటి అభినవరెడ్డి విమర్శించడం ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మట్టి మాఫియా ఇసుక మాఫియా చేస్తున్నారని మీరు విమర్శిస్తున్నారు కానీ ఎమ్మెల్యే మట్టి మాఫియాను రాత్రి



సమయంలో కూడా వెంటాడి వేటాడి పట్టుకుని సంబంధిత అధికారులకు అప్పగిస్తున్నారని అలాంటి విషయాలు మీకు కనిపించవా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే నిరంతరం పేదవారి సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం తపనపడే ఎమ్మెల్యే రావడం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఐ.మోహన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, సొసైటీ డైరెక్టర్లు గని శ్రీనివాసులు నాయుడు, కోడూరు నాగిరెడ్డి, నాయకులు చేబ్రోలు వసంతరావు, గువ్వల కృష్ణారెడ్డి, ఏగినేని శ్రీనివాస నాయుడు, గాలి శేషయ్య, ఎం.రాయుడు, గురజాల వాసు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర నాయుడు, ఆరికొండ శ్రీనివాసులు, పల్లాపు అంకయ్య తదితరులు ఉన్నారు.

# పిల్లలకి న్యూట్రిషన్ ఫుడ్ ప్రభుత్వం అందించాలి

**వారి సహకారంతో ముందుకు నడిపిస్తాం**




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** హెవీడోస్ మందులు వాడుతున్న 300 మంది వ్యాదిగ్రస్త పిల్లలకి నెలకి సరి పడా న్యూట్రిషన్ ఫుడ్ సప్లై చేసిన నిర్మల్ కుమార్ ముఖ్య అతిథిగా జనసేన నాయకులు కిషోర్ గునుకుల, వారి సతీమణి నెల్లూరు ఏఎంసీ డైరెక్టర్ విజయలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ.. ఇలాంటి పిల్లలకి న్యూట్రిషన్ ఫుడ్ ప్రభుత్వం అందించాలి అనే వారు సంకల్పాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో చర్చించాం.. కూటమి నాయకుల సహకారంతో వారి సంకల్పం ముందుకు నడిపిస్తామన్నారు సాటి మనుషిని ప్రేమించే తత్వం మాకు చిన్ననాటి నుంచి నేర్పిన మా గురువుగారు టైటస్ నిర్మల్ కుమార్ చేతుల మీదుగా ఈ బాధితులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించిన ప్రతిసారి మా ఆయుష్షు, ఆశయం నాలుగడుగులు ముందుకు వేచినట్టేనన్నారు. అనంతరం జనసేన కిషోర్ గునుకుల మాట్లాడుతూ.. దాదాపు మూడు సంవత్సరాల నుంచి వ్యాధి పీడిత పిల్లలకు హెవీడోస్ మందులు ఇస్తున్నందున అవి తట్టుకునేందుకు న్యూట్రిషన్ ఫుడ్ సప్లై చేయాలి అనే సంకల్పంతో ప్రతినెలా దాదాపు 300 నుంచి 500 మంది పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ సప్లై చేస్తున్న అబైండింగ్ హోప్ చర్చ్ నిర్వాహకులు, పూర్వ సర్వోదయ లెక్చరర్ శ్రీ టైటస్ నిర్మల్ కుమార్ గారి ఆహ్వానం మేరకు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నాయకుడు జయప్రకాష్, ట్రాన్స్జెండర్ నాయకులు అలేఖ్య తదితరులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని ముందుకు నడిపించాలంటే ఎంతో సామర్థ్యం కావాలి. ఇంటర్మీడియట్ చదివే రోజుల్లో ఊహ తెలిసే రోజుల్లో ప్రతి మనిషిని ప్రేమగా ఆప్యాయంగా పలకరించటమే కాక స్టూడెంట్స్‌కి ఎంతమందికో సహాయ సహకారాలు అందించిన నిర్మల్ కుమార్ ఆదర్శాన్ని మేము ముందుకు నడిపిస్తామన్నారు. దీవెనలు అందుకునేందుకు గుడికి చర్చికి మసీదుకి వెతుక్కుంటూ వెల్తామని, నాకు పిలిచిణమరీ దీవెనలు అందిస్తారు మా నిరంమల్ గారు.. సాటి మనిషిని ప్రేమించాలి అని పుస్తకాల్లో చూసిన మాటను సత్యంగా ఆయన రూపంలో చూశామన్నారు. ఎప్పుడూ కోరిన విధంగానే భగవంతుడు వారికి మానవ జీవితం 100ఏళ్ళు ఉంటే 1000 ఏళ్ళు జీవించే అవకాశాన్ని ఇచ్చి మరింత మందికి సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నానన్నారు. ఈ సహాయం ప్రభుత్వ చేపట్టాలి అనేది ఆయన సంకల్పం. పౌర సరఫరాల శాఖా మాత్యులు నాదెళ్ల మనోహర్, జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు చర్చించామన్నారు. ఇబ్బందుల్లో ఉన్న ఆర్తులను ఆదుకోవడమే పవన్ కళ్యాణ్ లక్ష్యం వారి ఆశయ సాధనకు కట్టుబడి పని చేస్తామని, అందరి బాధలు తొలగించే రోజులు ముందున్నాయి ఇబ్బంది సమస్య ఎక్కడున్నా అక్కడ పవన్ కళ్యాణ్ ఉన్నారు. తప్పకుండా ఈ వ్యాధి పెడితే పిల్లలు ఎవరైతే ఉన్నారో వారందరికీ కూడా టార్గెట్ సివిల్ సప్లైస్ కింద రాష్ట్రం మొత్తం అందేవిధంగా త్వరలో చర్యలు చర్యలు ముందుకు తీసుకెళ్తామని తెలియజేస్తున్నానని తెలిపారు.

## రాజకీయ వ్యవస్థకు లోక్ నాయక్ ఆదర్శప్రాయుడు : సామాజికవేత్త మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** భారత దేశ రాజకీయ వ్యవస్థకు ఆదర్శ ప్రాయుడు లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ అని లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం.మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. నేడు ఆయన జయంతి సందర్భంగా మాట్లాడుతూ 1902 అక్టోబర్ 11వ తేదీన బీహార్ రాష్ట్రంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి దేశ స్వతంత్రం కోసం పోరాడిన గొప్ప త్యాగశీలని ఆయన బ్రహ్మచారిగా జీవిస్తూ భారత దేశ రాజకీయాల్లో అగ్రగన్యుడుగా ఉంటూ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం అనుభవించిన గొప్ప దేశభక్తుడని పేర్కొన్నారు. అవినీతి వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించి స్వేచ్ఛ స్వాతంత్రం కోసం పోరాడి జనతా పార్టీని ఏర్పాటు చేసి అధికారంలోకి తీసుకురావడం జరిగింది. ఎలాంటి పదవులు ఆశించకుండా సోషలిస్టుగా సామ్యవాద వ్యవస్థ ఉండాలని కలలు కనిన గొప్ప త్యాగశీలని వారిని రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు ఆదర్శంగా తీసుకొని ప్రజాస్వామ్యవాదులు ప్రజలను మేల్కొల్పి రాజ్యాంగ నిర్మాతలు కలలు కన్న సమాజాన్ని నిర్మించాలని కోరినారు 1979 అక్టోబర్ 8వ తేదీన ఆయన మరణించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలంలోని కరటంపాడు ఎస్టీ కాలనీ సమీపంలో నెల్లూరు–ముంబై జాతీయ రహదారిపై శనివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మృతుడు జలసత్రం వేమయ్య తన కూతురు ఆమె పిల్లలతో కలిసి నెల్లూరు బీవి నగర్ నుండి బద్వేల్‌కు ఓ శుభ కార్యక్రమానికి వెళ్లేందుకు కారులో బయలుదేరి వస్తుండగా కరటంపాడు సమీపంలో ఎస్టీ కాలనీ వద్ద జలసత్రం వేమయ్య కల్వర్టను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ప్రయాణిస్తున్న మృతుడి కూతురు సహస్ర, కొడుకు యశ్వంత్, భార్య మౌనిక ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహస్ర రెండు సంవత్సరాల చిన్నారి మృతి చెందింది. తల్లి మౌనిక పరిస్థితి విషమంగా ఉండగా కొడుకు యశ్వంత్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ జిలాని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాలే పాటి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**కావలి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర ఆగ్రో చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు ఇటీవల విజయవాడలో అస్వస్థకు గురయ్యారు. వెంటనే ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఐటీ మంత్రి నారా లోకేష్ వారిన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని తెలిపారు. అనంతరం శనివారం కమ్మ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి గుడి దగ్గర 101 కొట్టడం, అనంతరం మాలేపాటి సుబ్బానాయుడు ఆరోగ్యంతో తిరిగి క్షేమంగా ప్రజల మధ్యలో ఉండాలని ప్రజలకు ఎంతో సేవ చేయాల్సిన అవసరత ఉందని, కాబట్టి దేవుడు తనకి మంచి ఆరోగ్యం ఇవ్వాలని కోరుకున్నారు. అనంతరం అందరికీ ప్రసాదాన్ని అందించారు.

# ఆరోగ్యశ్రీ సేవలను తక్షణమే పునరుద్ధరించాలి




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు బకాయిల వల్ల ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంతో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) 53, 54 డివిజన్ల శాఖల ఆధ్వర్యంలో శనివారం ఉదయం జనార్దన్ రెడ్డి కాలనీ మసీద్ సెంటర్ నుండి ర్యాలీగా వెళ్లి అర్బన్ హెల్త్ సెంటర్ ఎదుట నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శివర్గ సభ్యులు జి.నాగేశ్వర రావు, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్ మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వేల కోట్ల రూపాయలు బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదని ప్రైవేట్ ఆస్పత్రిలో యాజమాన్యం రాష్ట్ర వ్యాప్తంగా బంద్ చేపట్టడంతో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందక ప్రాణాలు పోయే పరిస్థితి అనేక చోట్ల ఏర్పడి ఉందని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లలో తగిన సౌకర్యాలు కల్పించడంలో గడచిన కాలంలో దృష్టి పెట్టకపోవడంతో ప్రభుత్వ రంగంలోని ఆసుపత్రులలో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కొత్తగా 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటు వారికి అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ప్రజలకు తీవ్ర హాని చేస్తుందని అన్నారు. నిరంతరం పి4 జపం చేస్తున్న చంద్రబాబు పరిస్థితి అనుభవాన్ని దృష్టిలో పెట్టు కొని ప్రభుత్వ రంగంలో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. అర్బన్ హెల్త్ సెంటర్ల లో కనీస సదుపాయాలు కూడా లేకపోవడం నామమాత్రంగా వైద్య సేవలు ఉండడం వైద్య రంగంపై ప్రభుత్వ పనితీరుకు ఉన్న శ్రద్ధ తెలియజేస్తున్నదని అన్నారు. తక్షణమే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించి వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు బీపీ.నరసింహ, కే.పద్మ, శాఖా కార్యదర్శులు శ్రీనివాసులు రెడ్డి, శ్రీనివాసులు, మంజుల, స్థానిక నాయకులు ఎం.భార్గవి, షేక్ మహమ్మద, షేక్ షకీల, సమీవుల్లా, నక్క వెంకటేశ్వర్లులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలికా దినోత్సవం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్ తదితరులు ప్రసంగించారు. బాలికలకు విద్య, వైద్యం, ఆరోగ్యం అందించేందుకు అనేక అవకాశాలు, పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, హక్కులు, రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని, బాలికలకు ప్రత్యేక విద్యాసంస్థలు, వసతిగృహాలు, యూనివర్సిటీ ఉన్నాయన్నారు. ఈ అవకాశలను సద్వినియోగం చేసుకొని వృద్ధి చెందాలని, సాధికారత సాధించుకోవాలని వారు కోరారు. బాల్య వివాహలను ప్రోత్సాహించరాదని, చట్టరీత్యా నేరమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమాధికారినణి ఖాదారున్నీసా, జీవివి నాయకులు కెసి కృష్ణయ్య, సంధాని, ఒంటేరు మల్లికార్జున, ఎండి సాధిక్ హెస్సేన్, లెక్చరర్ మెర్సీ, బి.శ్రీనివాసులు, గద్దర్ బాబు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రెవెన్యూ అక్రమాలను సరిచేయాలని సీఎంకి వినతి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు మండలంలో గత ప్రభుత్వంలో జరిగిన రెవెన్యూ అక్రమాలను సరి చేయాలని, అనాధీన భూములకు తహసిల్దార్ లాగిన్‌లో చేర్పులు మార్పులకు అవకాశం కల్పించాలని సీఎం చంద్రబాబుకి పొదలకూరు పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన సీఎం చంద్రబాబుకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సమక్షంలో వినతిపత్రాన్ని అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో రెవెన్యూ శాఖలో జరిగిన అక్రమాలపై ప్రస్తుత సర్వేపల్లి ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నాయకత్వంలో చేసిన పోరాటాల ఫలితంగా అప్పటి తహసీల్దార్‌లు తలపుల స్వాతి, వీర వసంతరావులను సస్పెండ్ చేయడం జరిగిందని సీఎం చంద్రబాబుకు వివరించారు. కానీ వారు చేసిన అక్రమాలను సరి చేయకపోవడంతో రెవిన్యూ రికార్డులోని క్లాసిఫికేషన్‌లో అప్పటి తహసిల్దార్లు నమోదు చేసిన పేర్లే ఇప్పటికి కొనసాగుతున్నాయని సీఎంకి వివరించారు. ఫలితంగా అక్రమంగా భూమార్పిడి చేయించుకున్న వైసీపీ నాయకులు ఎంజాయ్ చేస్తున్నారని తెలిపారు. పొదలకూరు పూర్వ తహసిల్దార్ స్వాతి చేసిన అక్రమాలపై ఏసీబీ విచారణ నాలుగేళ్లుగా సాగుతూనే ఉందని వెల్లడించారు. అంతేకాకుండా అప్పట్లో సర్వేపల్లి శాసనసభ్యులు, మంత్రిగా పనిచేసిన కాకాణి గోవర్ధన్ రెడ్డి తన అధికారాన్ని ఉపయోగించి తోడేరు, మరుపూరు సచివాలయాలను ఏసీబీ పరిధిలోకి రాకుండా చేయగలిగారని పేర్కొన్నారు. కాబట్టి పొదలకూరులో సస్పెన్షన్‌కు గురైన తహసీల్దార్‌లు తలపుల స్వాతి, వీర వసంతరావు అక్రమాలపై ప్రత్యేకంగా ఆర్డీవో స్థాయి అధికారి చేత విచారణ జరిపించి వారు చేసిన అక్రమాలను రెవిన్యూ రికార్డుల్లో సరి చేయించాలని మనవి చేశారు. ప్రభుత్వం గతంలో పేదలకు పంపిణీ చేసిన భూములు రెవిన్యూ రికార్డుల్లో అనాధీనంగా నమోదై ఉండేవని, పట్టా పొందిన వ్యక్తి మరణించినట్లయితే వారసత్వంగా వారి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసేవారని తెలిపారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. అనాధీన భూములన్నింటినీ రెవిన్యూ రికార్డులోని క్లాసిఫికేషన్‌లో ప్రభుత్వ భూములుగా చూపించడం ద్వారా తహసిల్దార్ లాగిన్‌లో సవరణలకు అవకాశం లేకుండా పోయిందని విన్నవించారు. చిన్న పాటి మార్పులు చేయాలన్న సీసీఎల్ఏ లాగిన్‌కు వెళ్లాల్సి వస్తోందని ఇది చాలా కష్టతరంగా ఉందని చెప్పారు. ఫలితంగా ఏడేళ్లుగా భూ సమస్యల పరిష్కారం కోసం వేచి ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన అసైన్మెంట్ భూములను వారసత్వంగా పొందే క్రమంలో రెవెన్యూ రికార్డుల్లో పేర్లు మారకపోవడంతో తెలుగుదేశం కార్యకర్తలు, రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని తెలపడంతో ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే వాటికి శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు అర్బన్, రూరల్ పరిధిలో గల ఆరవ డివిజన్ అన్న అరుంధతి నగర్, సెట్టిగుంట రోడ్డులోని పలు అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. బాలికల హక్కులు అనగా విద్య హక్కు, ఆరోగ్య భద్రత, స్వతంత్రం గౌరవం, నిర్ణయం తీసుకోవడం, నాయకత్వ అవకాశాలు, ఆడపిల్లను పుట్టనిదాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్, రక్తహీనత, బాల్య వివాహాలు, గురించి బాలికలకు అవగాహన కల్పించారు. అలాగే ఏదైనా ప్రమాదం వచ్చినప్పుడు 100, 1098 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు వి.శకుంతల, కే.విజయలక్ష్మి, పి.విజయలక్ష్మి అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ కాన్సర్ ఆసుపత్రి కోఆర్డినేటర్‌గా కలికి శ్రీహరిరెడ్డి

**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రెడ్ క్రాస్ కాన్సర్ ఆసుపత్రి కోఆర్డినేటర్‌గా కావలికి చెందిన రెడ్‌క్రాస్ బాధ్యులు, ప్రముఖ సంఘసేవకులు కలికి శ్రీహరిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. శనివారం కాన్సర్ ఆసుపత్రిలో జరిగిన కాన్సర్ ఆసుపత్రి నిర్వహణ కమిటీ, దాతల సమావేశంలో నెల్లూరు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ క్యాన్సర్ హాస్పిటల్‌కు కోఆర్డినేటర్లుగా నెల్లూరుకు చెందిన యాలమూరి రంగారావు (రంగయ్య నాయుడు) తోపాటు కలికి శ్రీహరిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. క్యాన్సర్ హాస్పిటల్లో రానున్న రోజుల్లో ఎవరికైనా ఏవైనా ఇబ్బందులు ఉన్న, అనారోగ్యంగా ఉన్నటువంటి రోగులకు కలుగు ఇబ్బందులు ఏమైనా ఉంటే తెలియజేయవచ్చును. అలాగే కోఆర్డినేటర్లు అహర్నిసం రోగులకు సేవలు అందజేస్తామని తెలియజేశారు. హాస్పిటల్ అభివృద్ధికి పూర్తి సమయం కటాయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి సురేష్ కుమార్ జైన్, రెడ్‌క్రాస్ మేనేజింగ్ ఇన్ కమిటీ నెంబరు డాక్టర్ రాజేంద్రప్రసాద్, క్యాన్సర్ హాస్పిటల్



మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ నాగేశ్వర రావు, జనరల్ మేనేజర్ ఐ.భక్తవత్సలరెడ్డి, డాక్టర్ హరిత రాణి, డాక్టర్ మౌనిక రెడ్డి, సబ్ కమిటీ నెంబర్లు రజనీ, ప్రతాప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుణాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం అన్నగారి పాలెంలో అక్టోబర్ 17 నుండి 19 వరకు మూడు రోజులు పాటు జరిగే శ్రీ శ్రీ శ్రీ ముందర పొట్టమ్మ తల్లి దేవత సహిత శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి తిరుణాల మహెూత్సవ గోడ పత్రికను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముసునూరులో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయానికి విచ్చేసి ముందర పొట్టేమ్మను గంగమ్మను దర్శించుకోవాల్సిందిగా ఆ గ్రామ పెద్దలు కోరారు. తప్పక ఇచ్చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# ప్రతి కుటుంబానికీ ఆదాయం.. మెరుగైన జీవనోపాధి లక్ష్యం

- ప్రతీ ఇంటికీ చిరువ్యాపారం.. చిన్న పరిశ్రమో స్థాపించేలా ప్రభుత్వ ప్రణాళిక
- నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఈ తరహా స్మార్ట్ దుకాణాలు ఏర్పాటు చేస్తామని స్పష్టం
- వినూత్న ఆలోచన చేసిన మంత్రి నారాయణను ,అధికారులను అభినందించిన సీఎం
- కల్తీ మద్యం బాటిళ్లను గుర్తించేలా త్వరలో మొబైల్ యాప్
- పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు
- కల్తీ మద్యం, పీపీపీ కాలేజీల వ్యవహారంపై వైసీపీ దుష్ప్రచారంపై సీఎం చంద్రబాబు విమర్శలు

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

ప్రతీ కుటుంబానికి మెరుగైన ఆదాయం–జీవనోపాధి కల్పించే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీ– వన్ ఎంట్రప్రెన్యూర్ విధానంలో భాగంగా ప్రతీ ఇంటికీ చిరు వ్యాపారమో చిరు పరిశ్రమనో స్థాపించేలా పని చేస్తున్నామమని సీఎం వెల్లడించారు. శనివారం నెల్లూరు లోని మైపాడు గేట్ వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను సీఎం అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.7 కోట్లతో వ్యయంతో అత్యాధునికంగా ఈ దుకాణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 30 మాడ్యులర్ కంటైనర్లతో 120 దుకాణాలను ఏర్పాటు చేసి వీధి వ్యాపారులకు స్థిర వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించింది. వీటిని వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా లబ్ధిదారులైన దుకాణదారులతో మాట్లాడారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్‌లో దుకాణాలు పొందిన 120 మంది ఇప్పుడు ఎంట్రప్రెన్యూర్‌లు అయ్యారు. 18 ఏళ్లకు పైగా వీధి వ్యాపారాల చేసి ఇప్పుడు అత్యాధునిక దుకాణాలు పొంది వ్యాపారాలు చేస్తున్న మీ అందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను. రూ.7 కోట్లతో అత్యాధునిక కంటైనర్ దుకాణాలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మహిళలు, దివ్యాంగులకు ఈ దుకాణాలను అత్యంత పారదర్శకంగా కేటాయించాం. గతంలో అపరిశుభ్రమైన పరిస్థితుల్లో వ్యాపారాలు చేసుకునే స్థితి నుంచి ఇప్పుడు అత్యాధునిక దుకాణాల ద్వారా వ్యాపారం చేసుకునే సౌలభ్యం మీకు కలిగింది. కొనుగోలు దారులకు అన్ని వస్తువులూ ఒకే చోట లభించేలా ఈ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ ప్రాంతం ఏర్పాటు అయ్యింది. ఎవరైనా ఒక వస్తువు కొనుగోలు చేయాలంటే ఎక్కడికీ వెళ్లకుండా ఒకే చోట ఉండేలా ఏర్పాటు చేయటం అభినందనీయం. రూఫ్ టాప్ సీటింగ్, వైఫై లాంటి ఏర్పాట్లు చేయటం సంతోషంగా ఉంది. ఈ వినూత్న ప్రయత్నం చేసిన మంత్రి నారాయణ, పురపాలక శాఖ, మెప్మా వారిని అభినందిస్తున్నాను. ఈ తరహా వినూత్న ఆలోచనలు, ప్రయత్నాలు మరిన్ని జరగాలి. అని ముఖ్యమంత్రి అన్నారు.





### ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా కూటమి కార్యక్రమాలు

కూటమి ప్రభుత్వం పేదలు, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా కార్యక్రమాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ద్వారా నెల్లూరుకు ముందుగానే దీపావళి వచ్చిందని.. ఈ వెలుగులు శాశ్వతం చేస్తామని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో ఆధునిక దుకాణాలను ఏర్పాటు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. నెల్లూరు మైపాడు గేట్ వద్ద 120 స్మార్ట్ దుకాణాలకు సౌర విద్యుత్, వైఫై లాంటి ఆధునిక సదుపాయాలతో పాటు మహిళల ఆర్థిక స్వావలంబన కల్పించేలా తొలిసారి ఓ మంచి ప్రయోగం చేశామని ఇది చరిత్రలో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. 120 మంది చిన్న పారిశ్రామిక వేత్తలుగా మొదటి అడుగు వేశారని.. వారు మరింతగా ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి అభిలషించారు. రాష్ట్రంలో డ్వాక్రా, మెప్మా సంఘాలకు చెందిన 1 లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తామని అన్నారు.

### వీధి వ్యాపారం చేసిన తమకు శాశ్వత దుకాణాలు : మహిళా లబ్ధిదారులు

నెల్లూరు మైపాడు గేట్‌లో ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ లో దుకాణాలు దక్కించుకున్న మహిళలు అమితానందాన్ని వ్యక్తం చేశారు. మహిళా వ్యాపారులతో ముఖ్యమంత్రి అమరావతి నుంచి వర్చువల్ గా మాట్లాడి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ స్మార్ట్ దుకాణాలు వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు తెస్తాయన్న అంశాలను వారి నుంచే అడిగి తెలుసుకున్నారు. దుకాణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. వీధి వ్యాపారాలకు సైతం కిరాయి చెల్లించుకోలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తమకు ఈ దుకాణలు ఇచ్చి ఆదుకుని తమ జీవితాల్లో వెలుగులు నింపిందని లబ్ధిదారులు ముఖ్యమంత్రికి వివరించారు.




దీనిపై స్పందించిన సీఎం పేదలు, మధ్యతరగతి వారి జీవన ప్రమాణాలు పెంచేందుకే ప్రభుత్వం కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌లో దుకాణాలు దక్కించుకున్న మహిళా వ్యాపారులు వాటి ధృవీకరణ పత్రాలను చేతుల్లో పట్టుకుని ముఖ్యమంత్రికి చూపించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ద్వారా నిత్యావసరాలతో పాటు వివిధ వస్తువుల ధరలు తగ్గాయని రెండు శ్లాబ్ లతో ప్రజలపై భారం తగ్గిందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ నెల 16 తేదీన ప్రధాని మోదీ కూడా కర్నూలుకు వచ్చి ఈ అంశాలను ప్రజలకు వివరిస్తారని తెలిపారు.

### కల్తీ మద్యం గుర్తించేందుకు కొత్త యాప్

గత పాలనలో మద్యం విధానంలో చాలా అక్రమాలు చోటు చేసుకున్నాయని సీఎం అన్నారు. గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యంతో 30 వేల మంది ప్రాణాలు తీసి ఆడబిడ్డల తాళి బొట్లు తెంచారని.. ఆక్షేపించారు. రాష్ట్రంలో ఎవరు నకిలీ మద్యం విక్రయించినా వారికి అదే చివరి రోజు అవుతుందని సీఎం అన్నారు. ఇటీవల ములకల చెరువులో నకిలీ పమద్యం తయారు చేసిన వారిని పట్టుకుని కేసులు పెట్టామని ..ఈ వ్యవహారంలో టీడీపీ వారున్నా ఉపేక్షించకుండా అరెస్టు చేసి కఠినంగా వ్యవహరించామని అన్నారు. తప్పు చేసిన వారి పట్ల చండశాసనుడిలా ఉంటానని ముఖ్యమంత్రి అన్నారు. కొందరు దీనిని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తూ శవరాజకీయాలు చేస్తున్నారని అన్నారు. తండ్రి చనిపోతే డ్రామాలాడారని.. బాబాయిని చంపేసి దుష్ప్రచారం చేయడం చూశామని వ్యాఖ్యానించారు. నెల్లూరులో సాధారణ మరణాన్ని కూడా మద్యం తాగి చనిపోయారంటూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. నకిలీ మద్యాన్ని గుర్తించేందుకు త్వరలోనే ప్రభుత్వం ఓ యాప్ ను తీసుకురానుందని సీఎం ప్రకటించారు. అనుమానం ఉన్న ఎవరైనా మద్యం బాటిల్ పై ఉన్న హెూలో గ్రామ్ స్కాన్ చేస్తే వివరాలు తెలుసుకునేలా యాప్ రూపొందిస్తున్నట్టు వివరించారు.

### ఉచిత వైద్యం అందిస్తే వైసీపీకి అభ్యంతరం ఏమిటి

పీపీపీ విధానంలో కొత్తగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల్లో ఉచిత వైద్యం అందిస్తే వైసీపీకి వచ్చిన అభ్యంతరం ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పీపీపీలో నిర్మించిన వైద్య కళాశాలల్లో నాణ్యమైన వైద్య సేవలతో పాటు 110 మెడికల్ సీట్లు అదనంగా పేద విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని సీఎం స్పష్టం చేశారు. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్న వ్యక్తులు వారికి అనారోగ్యం కలిగితే కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారని.. కానీ పేదలకు మాత్రం ఉచితంగా నాణ్యమైన వైద్యం వద్దా అని నిలదీశారు. తాను ఏ పని చేసినా పేదలను దృష్టిలో ఉంచుకునే చేస్తానని మంచి విద్య వైద్యంతో పాటు ఆదాయం పెరిగేందుకు కృషి చేస్తామని అన్నారు. గత పాలకులు అనుసరించిన విధానంతో ఆస్పత్రులు కడితే కనీసం 20 ఏళ్లు పడుతుందని అప్పటి వరకూ పేదలు ఇబ్బందులు పడాలా అని సీఎం ప్రశ్నించారు. ప్రస్తుత విధానంలో రెండేళ్లలోనే ఆస్పత్రులు అందుబాటులోకి వస్తాయన్నారు. యజ్ఞంలా చేస్తున్న మంచి కార్యక్రమాలకు విఘ్నాలు కల్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు. నెల్లూరులో కృష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులతో పాటు దగదర్తి ఎయిర్ పోర్టు, బుల్లెట్ ట్రైన్ కనెక్టివిటీ లాంటి ప్రాజెక్టులు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలు ఎంపిక చేసుకున్న ప్రభుత్వానికి వారి సహకారం అవసరం అని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, మెప్మా ఎండీ తేజ్ భరత్, కమీషనర్ నందన్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ తాళ్ళపాక అనురాధా, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, నగర అధ్యక్షులు మామిడాల మధు, టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనేతలు, అధికారులు పాల్గొన్నారు.



# అక్రమంగా బాణసంచా తయారీ, విక్రయించే వారిపై కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నిబంధనలు అతిక్రమించి అక్రమంగా బాణసంచా తయారీ, విక్రయించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల శనివారం వెల్లడించారు. ప్రజల శ్రేయస్సు కొరకు బాణసంచా తయారీ కేంద్రాలు స్టోరేజ్ గోడౌన్స్ మందు గుండు సామాగ్రి విక్రయించే దుకాణాలను, పరిసర ప్రాంతాల భద్రతాపరమైన ప్రామాణికలను పాటిస్తున్నారా లేదా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసు అధికారులకు ఆమె ఆదేశించారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆగస్మిక తనిఖీ చేసి అక్రమ నిల్వలు చేసిన ఇందుకూరుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు, విడవలూరు పరిధిలో ఒక కేసు, కందుకూరు టౌన్ స్టేషన్ పరిధిలో ఒక కేసు వారు నమోదు చేసినట్టు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో బాణసంచా తయారీ విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండి ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి బాణసంచా విక్రయించాలని సూచించారు. జిల్లాలో అక్రమంగా తయారయ్యే టపాసులు, నిల్వ, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని అధిక్రమించి విక్రయించిన వారిపై చట్ట ప్రకారం శిక్షార్హులు అని తెలియజేశారు. అంతేకాకుండా బాణసంచా విక్రయ తయారీ లైసెన్సు కలిగిన దుకాణదారులు ప్రమాదాల నివారణ కొరకు క్రింది నియమ నిబంధనలు పాటించాల్సి ఉంటుందన్నారు.

- ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు.
- ప్రతీ దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలి.
- బాణసంచా సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు నివాస ప్రాంతాలకు, విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు దూరంగా ఉండాలి.
- ఫైర్ అలారం ఏర్పాటుతోపాటు అత్యవసర పరిస్థితిలో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించే ఆయా కేంద్రాల వారికి అవగాహన కలిగించాలి.
- మందు గుండు విక్రయ కేంద్రాలను అధికారులు అనుమతించిన ప్రదేశంలోనే ఏర్పాటుచేయాలి.
- 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారిని మందుగుండు సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలలో పనిచేయించరాదన్నారు.
- బాణసంచా దుకాణాలకు దూరంలో వాహనాలను నిలుపుకునేలా చూసుకోవాలి.
- ఆయా కేంద్రాలలో పనిచేసే వారికి ప్రమాద సమయంలో తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలి. ముందస్తు జాగ్రత్త చర్యల వలన ప్రమాదాలను నివారించగలమని జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు తయారీ నిలువలు సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు లేదా 112కి ద్వారా పోలీసులకు తెలియజేయాలని ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఎస్పీ సూచించారు.

# ఆల్ బేక్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని రామలింగాపురం ప్రధాన రహదారిలో గల ఆయుష్ డెంటల్ హాస్పిటల్ దగ్గర నూతనంగా ఆల్ బేక్ స్టోర్ అండ్ రెస్టారెంట్‌ను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆల్ బేక్ రెస్టారెంట్ నిర్వాహకులు వంశీకృష్ణ మాట్లాడుతూ ఆల్ బేక్ అనేది దుబాయ్ దేశంలో ఫేమస్ రెస్టారెంట్ అని, ఆల్ బేక్ అంటే ది బెస్ట్ అని అర్థం వస్తుందన్నారు. దుబాయ్ దేశంలో ప్రాముఖ్యత గాంచిన ఈ రెస్టారెంట్‌ను సింహపురి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఉద్దేశంతో నెల్లూరులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మా రెస్టారెంట్ నందు ఫ్రైడ్ చికెన్, రోస్టెడ్ చికెన్ ఫేమస్ అన్నారు. ఇంకా మా రెస్టారెంట్లో పిజ్జా, బర్గర్, చికెన్ లాలీపాప్, పలు రకాల జ్యూస్ లు, ఐస్ క్రీమ్స్, మోజిటోస్, జిమ్ చేసే వారికి సలాడ్స్ వంటి అన్ని రకాల ఐటమ్స్ ను మన ఆల్ బేక్ రెస్టారెంట్లో మంచి నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను, అందరికీ అందుబాటు ధరలలో అందిస్తున్నామని తెలియజేశారు. తమను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ మదన్ కుమార్ రెడ్డి లెంబూరు రాజేంద్రప్రసాద్, బాలకృష్ణ చారి, మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి ఖర్చులకు రూ.10వేలు ఆర్థికసాయం

**సైదాపురం, సూర్యన్యూస్ :** మండల పరిధిలోని మొలకలపూండ్ల పంచాయతీ సైదాపురం గ్రామానికి చెందిన తలారి మగ్గం అంకయ్య కొన్నాళ్లుగా అనారోగ్య కారణంగా శనివారం మరణించారు. సమాచారం తెలుసుకున్న మండల తహసిల్దార్ సుభద్ర వారి సిబ్బందితో కలిసి సైదాపురంలోని తలారి అంకయ్య ఇంటికి వెళ్లి మట్టిఖర్చుల నిమిత్తం సైదాపురం మండలం తహసిల్దార్ సుభద్ర రూ.10వేల రూపాయల నగదు తలారి అంకయ్య సతీమణి మగ్గం లక్ష్మమ్మకి అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుభద్ర, ఆర్ఐ ప్రదీప్ కుమార్, వీఆర్వో హజరత్, ఇతర రెవెన్యూ సిబ్బంది తలార్లు ఇదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్‌పై జరిగిన దాడి హేయమైనది : మంద వెంకటేశ్వరరావు మాదిగ

**బోగోలు, మేజర్‌న్యూస్ :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నేడు శనివారం బోగోలు మండలం చెంచులక్ష్మీ పురంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నెల్లూరు జిల్లా ఇన్చార్జ్ మంద వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ ఈ దేశ అత్యున్నత న్యాయాధిపతి పై బీఆర్ గవాయ్ పై దాడి చేయడం అంటే ఈ దేశంలో దళిత గిరిజనులుల పరిస్థితి ఎలా ఉందో ఈ ఘటనే దానికి నిదర్శనం అని ఇలాంటి ఘటనలు మరోసారి పునరావతం కాకుండా ఉండాలంటే యావత్ సమాజం రోడ్డు మీదకు రావాలని కోరారు దాడికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. అదేవిధంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగలు మాట్లాడుతూ.. ఈనెల 13న నెల్లూరు కలెక్టరేట్ వద్ద జరిగే భారీ నిరసన కార్యక్రమంతో మన సత్తా చాటాలని అందుకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నలుమూలల నుండి వందలాది మంది తరలిరావాలని అందుకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు సన్నద్ధం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ నాయకులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్రనాయకులు ఏగూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ నాయకులు ఏసుపోగు జయరాజ్ మాదిగ, ఎంఎఈఎఫ్ నాయకులు గోసాల కొండలరావు మాదిగ, అక్కిలగుంట ఏసు మాదిగ, అంద్ర బుద్దయ్య మాదిగ, చింతకుంట అంకయ్య మాదిగ, కొమరిక రమణయ్య మాదిగ, చేవూరి కిరణ్ మాదిగ, గోసాల సుధాకర్ మాదిగ, బంకా పిలుప్ మాదిగ, వన్నం క్రిష్ణయ్య మాదిగ, డి.శ్రీనివాస్ మాదిగ, గోచిపాతల ఆనంద్ రావు మాదిగ, కావలి శ్రీనివాస్ మాదిగ, చేవూరి వరప్రసాద్, ఏసుపోగు నవీన్ మాదిగ, కర్రా మల్లికార్జున, డి.వాసు మాదిగ, ఎన్.గంగాధర్ మాదిగ, జనార్దన్ మాదిగ, జి.నాగరాజు వెంగళరావు మాదిగలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామాక్షమ్మ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా సంరక్షించండి





(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించిన కామాక్షి అమ్మవారి ఆలయ కమిటీ పాలక మండలి సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఆలయ సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ఎలాంటి భంగం కలగకుండా చూడాలని కోరారు. ఆలయ పాలక మండలి విధులకు సంబంధించి ఆమె వివరిస్తూ తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండలి సభ్యురాలిగా తన అనుభవాలను కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జొన్నవాడ ఆలయ పాలకవర్గానికి తెలిపారు. ఆలయ పవిత్రత కాపాడే విషయంలో దేవస్థాన కమిటీ ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. కమిటీ సభ్యులు నిస్వార్థంగా సేవా భావంతో ఆలయ అభివృద్ధికి పాటు పడాలని ఆమె ఆదేశించారు. అమ్మవారి ఆలయ ఆస్తుల రక్షణతో పాటు గతంలో ఆక్రమణలకు గురైన ఆస్తులను స్వాధీనం చేసుకునే దిశగా ఆలయ కమిటీ కృషి చేయాలని కోరారు. కామాక్షమ్మ అమ్మవారి ఆశీసులతోనే తాను ఎమ్మెల్యేగా విజయం సాధించానని, అమ్మవారి అనుగ్రహంతో ఆలయ పాలక మండలి సభ్యులుగా అవకాశం దక్కడం పూర్వజన్మ సుకృతమన్నారు. అర్చకులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ వివాదాలకు తావివ్వకుండా నిస్వార్థంగా పని చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహాయ సహకారాలతో టెంపుల్ టూరిజం కార్యక్రమంలో భాగంగా జొన్నవాడ శ్రీ కామాక్షి తాయి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయులు రెడ్డి, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ పెంచలయ్య, బుచ్చి, కోవూరు, విడవలూరు, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరు పేట మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసులు, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏటూరి శ్రీహరి రెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, సర్పంచులు, యూనిట్, క్లస్టర్ ఇంచార్జీలతో పాటు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరువ్యాపారులకు అండగా ఉంటాం



(మొదటి పేజీ తరువాయి)

చేపట్టినట్లు చెప్పారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన షాపులు అన్నిటిని మరమ్మత్తులు చేయాలని ఆదేశించామన్నారు. శనివారానికి 90 శాతం పనులు పూర్తయ్యాయని, సోమవారం నుండి షాపులు పునః ప్రారంభమవుతాయని మంత్రి భరోసా ఇచ్చారు. చిరు వ్యాపారస్తుల కోరిక మేరకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా తన వంతు బాధ్యతగా చిరు వ్యాపారులకు తన సొంత నిధుల నుండి కొంతమేర నగదు అందజేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం, వైద్యవిద్యను పేదలకు దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వైద్యాన్ని, వైద్యవిద్యను కూటమి ప్రభుత్వం పేదలకు దూరం చేస్తుందని ఆత్మకూరు వైసిపి నాయకులు తీవ్రంగా విమర్శించారు. శనివారం ఆత్మకూరులోని మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్యకళాశాలల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు కోటిసంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో నియోజకవర్గ వైసిపి పరిశీలకులు పేర్నాటి కోటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమ కార్యాచరణకు సంబంధించిన వాల్ పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో నాగులపాటి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ అధినేత జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో రాష్ట్రానికి ఎన్నడూలేని విధంగా 17 ప్రభుత్వ మెడికల్‌కాలేజిలను సాధించారన్నారు. కాగా ప్రభుత్వం మెడికల్ కాలేజిలను కూటమి ప్రభుత్వం ప్రవేటుపరం చేసేలా నిర్ణయించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, తమ అధినేత జగన్మోహన్‌రెడ్డి, తమ నాయకుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ఇంటింటా పర్యటిస్తామని, ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సంతకాలద్వారా సేకరిస్తామని, ఇదే సందర్భంగా తమపార్టీ నూతన కమిటీలను, అనుబంధసంఘాల కమిటీలను నియమిస్తామని, నేటి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి వైసిపి శ్రేణులంతా హాజరై విజయవంతం చేయాలని ప్రతాప్‌రెడ్డి కోరారు.

- ఇంటింటా పర్యటిస్తాం
- ప్రవేటీకరణను ఎండగడతాం
- సంతకాలు సేకరిస్తాం : వైసీపీ నేతలు

### పేదలకు వ్యతిరేకం చంద్రబాబు.. పేదలపక్షపాతి జగన్

ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పేదలకు వ్యతిరేకమని, తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని వైసిపినేత, ఆత్మకూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పేర్నాటి కోటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజిలను ప్రవేటీకరణకు కూటమి ప్రభుత్వం పూనుకోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ ప్రవేటీకరణకు వ్యతిరేకంగా తాము పోరాటాలు సాగిస్తామని, అందులోభాగంగా తమ నేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు, మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో కోటిసంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, అందులోభాగంగా ఆత్మకూరు నియోజకవర్గంలో 60వేల సంతకాలసేకరణ లక్ష్యంగా అధిష్టానం నిర్ణయించిందని, నూరుశాతం సేకరిస్తామని ఆయన పేర్కొన్నారు. నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రంలో పేదలందరికి కార్పోరేట్ విద్య, కార్పోరేట్ వైద్యం అందాలన్న సంకల్పంగా ఫీజ్‌రీయంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలు అమలుచేశారని, ఆయన ఆశయసాధనకు వచ్చిన జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఈపథకాలను మరింతగా విస్తృతపరిచి అమలు చేశారని, నాడు-నేడు కార్యక్రమంలో విద్యాసంస్థలను రూపురేఖలు మార్చారని, ఇంగ్లీష్‌మీడియం ప్రవేశపెట్టారని, కార్పోరేట్ హాస్పిటల్స్‌లో సేవలతోపాటు గ్రామీణ హెల్త్‌క్లినిక్‌లు ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అనాదిగా ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా కేవలం 11మెడికల్‌కాలేజిలు మాత్రమే ఉండగా జగన్మోహన్‌రెడ్డి 17మెడికల్‌కాలేజిలను సాధించారని ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రవేటుకు దారాదత్తం చేయడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉద్యమం సాగిస్తామని, ప్రజలనుండి సంతకాలు సేకరిస్తామని, రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిస్తామని, తమ పార్టీ కమిటీలను, సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కోటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈనెల28వతేదీన నియోజకవర్గకేంద్రంలో, వచ్చేనెల12వతేదీన జిల్లా కేంద్రంలో భారీ ధర్నాలు



నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

### వైద్యకళాశాలల ప్రవేటీకరణ దుర్మార్గం

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రవేటీకరణకు కూటమి ప్రభుత్వం నిర్ణయించడం అత్యంత దుర్మార్గమని, అన్యాయమని, పేదలకు తీవ్ర నష్టదాయకమని ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు, మాజీ జెడ్పిటిసి మెంబర్, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పేర్కొన్నారు. మెడికల్ కాలేజిలకు అనుబంధంగా సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్ కూడా ఉంటాయని, పేదలకు వైద్యవిద్య, వైద్యం లభిస్తాయని తమ నేత జగన్మోహన్‌రెడ్డి రికార్డుస్థాయిలో 17మెడికల్ కాలేజిలు సాధించారని ఆయన పేర్కొన్నారు. అలాంటి ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రవేటీకరణ గావించబూనడం అత్యంత విచారకరమన్నారు. పేదలకు వైద్యవిద్య అందనిద్రాక్షలాగా మారుతుందన్నారు. ఈప్రవేటీకరణను తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. తమ అధినేత జగన్మోహన్‌రెడ్డిదేశాలు, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో తాము పోరాటాన్ని కొనసాగస్తామని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. న్యాయవాది, నియోజకవర్గ వైసిపిన్యాయవిభాగం అధ్యక్షుడు నందా ఓబులేశు, వైసిపి రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు వైద్యకళాశాలల ప్రవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి, కౌన్సిలర్, వైసిపి మున్సిపల్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకూరు కామాక్షయ్యనాయుడు, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కల్పనారెడ్డి, జమ్మల సుబ్బారెడ్డి, తోడేటి మణి, కొండా చిన్న వెంకటేశ్వర్లు, కలామ్, పలువురు వైసిపి వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిమలూరులో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం మహిమలూరులో ఆధార్‌నమోదు కేంద్రాన్ని ఎంపిడివో పి.రఫీఖాన్, సర్పంచ్ పి.చంద్రశేఖర్‌లు ప్రారంభించారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్రా సతీష్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఆధార్‌కేంద్రం మహిమలూరుతోపాటు పరిసరగ్రామాలవారికి, మండలంలోని అన్ని గ్రామాలవారికి సేవలందించబడుతుందని ఎంపిడివో రఫీఖాన్ పేర్కొన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నూతన ఆధార్‌కార్డులు పొందడం, ఆధార్‌కార్డులో మార్పులు, అథెంటికేషన్స్, మొబైల్‌నెంబర్ మార్పు, చిరునామా మార్పు తదితరాలను ఈ ఆధార్‌కేంద్రంలో పొందవచ్చని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్, తెలుగుదేశం నాయకులు వల్లూరు వెంకటరమణారెడ్డి, మద్దినేని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్టీలకు ఆధార్‌స్పెషల్ క్యాంపులు :** మహిమలూరు, కరటంపాడు సచివాలయాల పరిధిలో ఎస్టీలకు ప్రత్యేకంగా ఆధార్‌క్యాంపులు నిర్వహిస్తామని ఎంపిడివో రఫీఖాన్ తెలిపారు. ఈనెల 13వతేదీ అప్పారావుపాళెం, బట్టేపాడు, మురుగుళ్ళ సచివాలయాలకు చెందిన అప్పారావుపాళెం, బట్టేపాడు, నల్లపురెడ్డి పల్లి, మురుగుళ్ళ, కనుపూరుపల్లి, బండారుపల్లిలకు చెందిన ఎస్టీలు ఆధార్ కేంద్రాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. 14వ తేదీన నువ్వూరుపాడు, రామస్వామిపల్లి, చెర్లోయడవల్లి సచివాలయాలకు చెందిన మహిమలూరు, నువ్వూరుపాడు, దేపూరు, రామస్వామిపల్లి, చెర్లోయడవల్లి, నారంపేట, రావులకొల్లు గ్రామాల ఎస్టీలు వినియోగించు కోవాలని, 15వతేదీన కరటంపాడు, వెన్నవాడ, వాసిలి, బోయలచిరువెళ్ళ సచివాలయాలకు చెందిన కరటంపాడు, ఆరవేడు, వెన్నవాడ, పడకండ్ల, వాసిలి, బోయలచిరువెళ్ళ, పమిడిపాడు గ్రామాల ఎస్టీలు ఆధార్ కేంద్రాలను వినియోగించుకోవాలని రఫీఖాన్ కోరారు.

## ధనలక్ష్మీపురం నారాయణలో మెడికల్ క్యాంప్

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్థానిక ధనలక్ష్మీపురం నందుగల నారాయణ బాలికల రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు, సిబ్బందికి మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో నారాయణ మెడికల్ కళాశాలకు చెందిన జనరల్ ఫిజీషియన్ డాక్టర్ చైతన్య, ఆప్తమాలజీ డాక్టర్ శివప్రియ, దంత వైద్య నిపుణులు డాక్టర్ సాయి కృష్ణ, గైనకాలజిస్ట్ డాక్టర్ శరణ్య తదితరులు పాల్గొని విద్యార్థులకు సిబ్బందికి వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన అవసరమన్నారు. ముందుగా వ్యాధులను దరిచేరనివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా చేతులను శుభ్రపరచుకోవాలన్నారు. ఆహారం తిన్న తర్వాత నోటిలో దంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా



ఉంచుకోవాలని సూచించారు. అలాగే మంచి ఆహార నియమాలు పాటిస్తూ ఆకుకూరలు కూరగాయలను అధికంగా తీసుకుంటూ కళ్ళను పరిరక్షించుకోవాలని తెలిపారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం రవి వర్మ మాట్లాడుతూ ప్రతి యాడాది విద్యార్థులకు ఆరోగ్య నియమాలపై అవగాహన కల్పించడమే కాకుండా వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు ఇస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ మోపిదేవి నాగమణి మాట్లాడుతూ.. నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఏజీఎం రవి వర్మ సూచనల మేరకు విద్యార్థులకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ విభాగాలకు చెందిన నిష్ణాతులైన వైద్య నిపుణులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని విద్యార్థులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంపొందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల హెచ్‌ఆర్ మస్తానయ్య, సుభాష్, నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ సుప్రజా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టినవారిని శిక్షించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** చిత్తూరుజిల్లా వెదురుకుప్పం మండలం దేవలంపల్లిలో రాజ్యాంగనిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వైసిపి చెందిన బొమ్మాయిపేట సర్పంచ్ గోవిందయ్య నిప్పుపెట్టారని, ఆయనపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆత్మకూరుకు చెందిన రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి, సర్వేపల్లి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దావా పెంచలరావు ప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టడం దళితజాతినే అవమానించినట్లేనని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండేలా వెంటనే నిందితుడిపై కఠన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈసంఘటనను దావా పెంచలరావుతోపాటు సీనియర్ నాయకుడు డాక్టర్ కానగల వెంకటరమణయ్య, సోమశిల ప్రాజెక్టు ఉత్తరకాలువ వైస్‌చైర్మెన్ పూనుగుంట ధనుంజయ, అనంతసాగరం మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు బొర్రాబాబు, ఆత్మకూరు ఎస్సీసెల్ నాయకుడు జూగుంట కొండయ్య, బసవరాజుపాళెం బూత్‌కన్వీనర్ దివానపు నరశింహారావు, మహిమలూరు బూత్‌కన్వీనర్ రంపతోటి పుల్లయ్య, తెలుగుదేశం నాయకులు నరేష్, భూమనరాజు, కన్నెమరకల రమణయ్య, దీపాల బాబు తదితరులు తీవ్రంగా ఖండించారు. ఆ గ్రామంలో సులోచన అనే మహిళ పూరింటికి ఎవరో నిప్పునెట్టారని, గోవిందయ్యకు ఫోన్‌చేయగా వచ్చి తాను న్యాయంచేస్తానని, ఆమె ధర్నా చేయగా డిఎస్‌పి రావడంతో ఆయన కాళ్ళమీదబడిన గోవిందయ్య అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టినవారిని కఠినంగా శిక్షించాలంటూ డ్రామా ఆడారని దావా పేర్కొన్నారు. సిసిపుటేజిలు చూసిన పోలీసులు నిప్పుపెట్టింది గోవిందయ్యగా నిర్ధారించి అరెస్ట్ చేశారని ఆయన పేర్కొంటూ గోవిందయ్యను కఠినంగా శిక్షించాలని దావా పెంచలరావు కోరారు.

# న్యాయమూర్తుల శిక్షణా తరగతులకు హైకోర్టు జస్టిస్ శ్రీనివాసులు రెడ్డి

## ఘన స్వాగతం పలికిన జిల్లా జడ్జి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం నాడు జరిగిన జిల్లా స్థాయి న్యాయమూర్తుల శిక్షణా తరగతుల కార్యక్రమానికి రాష్ట్ర హైకోర్టు జడ్జి, నెల్లూరు న్యాయ పాలన వ్యవహారాల జడ్జ్ జస్టిస్ కే.శ్రీనివాస్ రెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జిల్లా ఎస్పీ హైకోర్టు జడ్జికి ఘన స్వాగతం పలికారు. న్యాయమూర్తుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ సి.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీతాపతి కోర్టు ఆవరణకు చేరుకున్న వెంటనే వారికి మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. న్యాయమూర్తులకు స్వాగతం పలికిన వారిలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వైఓ నందన్, నగరంలో న్యాయమూర్తులు పాల్గొన్నారు. తర్వాత హైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా అధికారులు జిల్లా ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం జరిగిన జిల్లాస్థాయి న్యాయమూర్తుల శిక్షణ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొన్నారు. హైకోర్టు న్యాయమూర్తుల రాకతో జిల్లా కోర్టు ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.

# విజయ గణపతి ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన



- దేవాలయాల నిర్మాణంతో సమాజంలో ధార్మిక చింతన పెరుగుతుంది
- గణనాథుడి అనుగ్రహంతో, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి
- వేమిరెడ్డి దంపతులకు వేదపండితుల ఆశీర్వచనాలు

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం జేమ్స్ గార్డన్‌లో సుధా మాధవ్ మిత్రమండలి ఆధ్వర్యంలో తలపెట్టిన విజయ గణపతి ఆలయ నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేద పండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించిన శంఖుస్థాపన కార్యక్రమంలో వేమిరెడ్డి దంపతులు ఆలయ పునాదికి తొలి ఇటుక వేశారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి మాట్లాడుతూ.. దేవాలయాల నిర్మాణంతో సమాజంలో ధార్మిక చింతన పెరుగుతుందని పేర్కొన్నారు. గణనాథుడి అనుగ్రహంతో, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్, డాక్టర్ పోకల రవి, జనసేన నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు

# వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ప్రారంభం : ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 1వ డివిజన్ కోడూరుపాడు గ్రామం నందు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి నుండి గ్రామస్థాయి వరకు 45 రోజులపాటు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా కోటి సంత కాల 'ప్రజా ఉద్యమం' పోస్టర్ల ఆవిష్కరణ, సంతకాల సేకరణ కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ ఇన్‌చార్జులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి దర్శించుకున్న బీద మస్తాన్ రావు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పడారుపల్లి లోని గంగమ్మ తల్లి దేవస్థానం నందు గంగమ్మ తల్లిని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ దర్శించుకోవడం జరిగింది. అనంతరం గంగమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అలాగే పూలమాలలు వేసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పడారుపల్లి గంగమ్మ తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సమస్య మీది.. పరిష్కారం మాది కార్యక్రమం

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని 12వ వార్డు నందు మహా జన సైన్యం వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ నాయకులు చేవూరి సురేంద్ర ఆధ్వర్యంలో సమస్య మీదిబి పరిష్కారం మాది అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారి సైన్యంతో కలిసి 12వ వార్డులో ప్రతి గృహాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకొని వారి సమస్యలు ఒక్కొక్కటిగా తెలుసుకొని ఈ సమస్యలను కావలి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ నాయకులు చేవూరు సురేంద్ర తెలిపారు. 12వ వార్డులో ఎక్కువగా సమస్యలు డ్రైనేజీ, రోడ్లు, ఆక్రమణలు ఏమైనా ప్రజలకు ప్రమాదాలు జరిగితే, అంబులెన్స్ వచ్చేందుకు చాలా ఇబ్బందికరంగా తయారైందని, ఈ ప్రాంతంలో ఎక్కువగా పాములు సంచరిస్తున్నాయని చిన్న బిడ్డల దగ్గర నుంచి పెద్దవారు వరకు భయపడుతున్నట్లు తన దృష్టికి ఈ సమస్యలు వచ్చాయని త్వరలోనే ఎమ్మెల్యే కావ్య దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు తన వంతుగా సాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సైన్యం, టిడిపి నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వర్షానికి నేలకొరిగిన వరిపంట



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం వెన్నవాడలో వర్షానికి దాదాపు 210ఎకరాల్లో కోతదశలో ఉన్న వరిపంట నేలకూలింది. దాంతో 86మంది రైతులు తీవ్రంగా నష్టపోనున్నారు. పంట కోతదశలో ఉండగా అడపాదడపా ఆకాశం మేఘావృతమే అందరు రైతులు ఆందోళన చెందుతున్నారు. కాగా శుక్రవారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురవడంతో వెన్నవాడలో వరిపైరు నేలకూలింది. గింజలు రాలిపోవడం, రంగుమారడం జరుగుతుందని, ఎంతో వ్యయప్రయాసలతో పండించిన పంటచేతికొచ్చే సమయంలో ఈవిధంగా వర్షానికి నేతకూలడం పట్ల రైతులు తీవ్రంగా ఆవేదనకు గురయ్యారు. పొలాల్లో భారీగా నీరు చేరడంతో ఈపంట ఇప్పట్లో వెంటనే నిలబడేలా లేదని వారు వాపోతున్నారు. ప్రభుత్వం పరిశీలించి తగురీతిలో ఈ రైతులను ఆదుకోవాలని వారంతా కోరుతున్నారు.

## విజయ గణపతి ఆలయం శంకుస్థాపన హెూమం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జేమ్స్ గార్డెన్ 45వ డివిజన్, నెల్లూరు సిటీ జనసేన నాయకులు బెల్లపు సుధా మాదవ్,తెలుగుదేశం నాయకులు మునగా గిరి ఆహ్వానం మేరకు నెల్లూరు సిటీ, 45వ డివిజన్లో విజయ గణపతి ఆలయం శంకుస్థాపన కార్యక్రమం లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వారి సతీమణి కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రశాంతి తెలుగుదేశం నాయకులు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ప్రముఖ వైద్యులు డాక్టర్ పోకల రవిలితో జనసేన సిటీ పర్యవేక్షకులు గునుకుల కిషోర్ వారి సతీమణి నెల్లూరు మార్కెటింగ్ కమిటీ సభ్యురాలు విజయలక్ష్మి గునుకుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదభరితంగా ఆర్ అండ్ బి బ్రిడ్జి

- బ్రిడ్జి స్లాబ్‌కు భారీ రంధ్రం
- మరమ్మత్తులు చేయాలని విజ్ఞప్తి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు మండలం సూరాయపాలెం విఘ్నేశ్వరుని ఆలయం సమీపంలో సంగం-చేజర్ల రహదారిలో ఏటి కాలువపై ఉన్న బ్రిడ్జి కి భారీ రంధ్రం ఏర్పడి ప్రమాద భరితంగా తయారై ఉంది. ఈ రహదారి సంగం-కలువాయి స్టేట్ హైవే కావడంతో ప్రతి రోజూ ఈ మార్గంలో వాహనాలు పెద్ద సంఖ్యలో తిరుగుతుంటాయి. అంతేకాకుండా సురాయపాలెంలో ఇసుక రీచ్ ఉండడంతో ఈ మార్గంలో ఇసుక లోడులతో భారీ వాహనాలు నడుస్తున్నాయి. అధిక లోడుల కారణంగా బ్రిడ్జి స్లాబ్ కూలి రోడ్డుపై పెద్ద గోతి ఏర్పడింది. దీనికి తోడు అక్కడ పెద్ద మలుపు ఉండటంతో రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇక్కడ ప్రమాదాలు జరుగుతుండడంతో స్థానికులు ఆ రంధ్రానికి రాళ్లు వేసి ప్రమాద సూచికగా ఒక కర్రను నిలబెట్టారు. బ్రిడ్జి పూర్తిగా కూలిపోయి రాకపోకలకు ఇబ్బంది కలగక ముందే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి బ్రిడ్జికి మరమ్మత్తులు చేయించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.